క్లుప్తంగా

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

కంచిలి: ఈ నెల నాలుగో తేదీ ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మండల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాద్ నుంచి ఉత్తర్వులు విడుదలైనట్లు అసిస్టెంట్ ఇంజినీర్ ఎస్.గురవయ్య తెలిపారు. కంచిలి, మఠం సరియాపల్లి గ్రామాల్లోని సబ్ స్టేషన్లలో సాంకేతిక సమస్యల్ని పరిష్కరించడానికి, విద్యుత్‌లైన్లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టేందుక సరఫరాను నిలిపి వేస్తున్నామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నేడు సబ్సిడీపై టమాటాల విక్రయం

పలాస: పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు(పద్మనాభపురం) వద్ద గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు సబ్సిడీపై కిలో 50 రూపాయల చొప్పున టమాటా పండ్లను విక్రయించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ పి.వి.సతీష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఒక్కొక్కరికీ కిలో మాత్రమే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న లక్ష్మణరావు

సోంపేట: సత్యసాయి సేవాసంస్థలు, బ్యాంకర్ల గ్రామీణ ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ సౌజన్యంతో అందజేస్తున్న మగ్గం శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సత్యసాయి సేవాసంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు కోరారు. సోంపేట సత్యసాయి సేవామందిరంలో 40 రోజుల మగ్గం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో మహిళలు ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సత్యసాయి సేవాసమితి సభ్యులు టంకాల బాబ్జీ, ఈపరి రవి, రాంప్రసాద్ వుట్ల, ఎం.తిరుమలరావు, టంకాల ప్రవీణ్, బి.రాము పాల్గొన్నారు.

క్రైం కానిస్టేబుల్‌కు ఘన సత్కారం



కోటేశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: కాశీబుగ్గ సర్కిల్ పోలీసు స్టేషన్ పరిధిలో క్రైం విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేసి బదిలీపై వెళ్లిన బిడ్డకి కోటేశ్వరరావును స్థానిక యువకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈయన సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా కేసుల పరిష్కారంలో చూపిన చొరవను అభినందిస్తూ దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రాపాక జానకీరావు, మార్పు ఆదినారాయణ, పిట్ట ప్రవీణ్, రాపాక లోకేష్, వాసుదేవరావు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

టెక్కలి: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వైఎస్సార్ కాంతిపథంలో పనిచేస్తున్న వీవోఏలు కోరారు. ఈ మేరకు మండలంలోని వీవోఏలు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దు చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, 15 సంఘాలలోపు ఉన్న వీవోఏలకు వేతనాలు చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాగమణి, శ్రీలత, జ్ఞానేశ్వరి, లక్ష్మి, ఉమారాణి, దేవిక, ప్రమీళ, సావిత్రి ఉన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా మధుకేశ్వరరావు కొనసాగింపు



మధుకేశ్వరరావుకు అభినందిస్తున్న పార్టీ నాయకుడు గోపి

వజ్రపుకొత్తూరు రూరల్: వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా దువ్వాడ మధుకేశ్వరరావును మరో ఆరు నెలలు కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అధ్యక్షుడితోపాటు డైరెక్టర్లు బగాది హరికృష్ణ, దాసరి దాలయ్య కూడా కొనసాగనున్నారు. మధుకేశ్వరరావును వైఎస్సార్‌సీపీ నాయకులు మామిడి గోపి, శిష్టు నీలాచలం, శిష్టి గౌతమ్, యద్దళ్ల పాపారావు అభినందించారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

సంతబొమ్మాళి: బోరుభద్ర గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి మందిరానికి మరువాడ సర్పంచ్ సురాడ ధనలక్ష్మి విరాళాన్ని ప్రకటించారు. పది వేల రూపాయలను కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు.

సంపూర్ణ పోషణతో ఆరోగ్యానికి రక్ష

- టేక్‌హోమ్ రేషన్‌కిట్ల పంపిణీలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



టెక్కలి: పోషణ కిట్లను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



కోటబొమ్మాళి: పోషణకిట్లను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ రోజారాణి, సర్పంచ్ సంజీవరావు తదితరులు



కవిటి: పోషణ కిట్లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

కవిటి: పేదల ఆరోగ్యానికే రక్షణగా ప్రభుత్వం నిలుస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఇందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులకు సంపూర్ణ పోషణకిట్లను ప్రభుత్వం అందజేస్తోందని చెప్పారు. ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 269 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ కిట్లు పంపిణీ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. కవిటి మండలం సర్తుపుట్టుగలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి టేక్‌హోమ్ రేషన్‌కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కడియాల ప్రకాష్, ఐసీడీఎస్ పీవో పురాణం నాగరాణి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే అంగన్‌వాడీ సరుకులు

టెక్కలి: లబ్ధిదారుల ఇంటి వద్దకే అంగన్‌వాడీ సరుకులు అందజేసే విధంగా ప్రభుత్వం 'టేక్ హోమ్ రేషన్' (ఇంటి వద్దకే పౌష్టికాహారం) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలిలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యంగా మారిన అంగన్‌వాడీల రూపురేఖలు మారుస్తూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పౌష్టికాహారం అందజేసే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. మండలంలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల నిర్వాహణ పై వివరాలు తెలుసుకున్నారు. ఐసీడీఎస్ పీఓ పి.శోభారాణి, సూపర్‌వైజర్లు బి.లక్ష్మి, టి.సంధ్యారాణి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, నాయకులు జి.అప్పలరెడ్డి, జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, ఎం.శంకర్, డి.పోలయ్య, ఎం. శివరావ్, ఎ.రాహుల్, శ్రీనివాస్, ఉదయ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో కోటబొమ్మాళి మండలంలో ఉన్న 130 అంగన్‌వాడీ కేంద్రాల్లో టేక్‌హోమ్‌రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. మండల కేంద్రంలో పది అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి ఒకేచోట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ఎంపిపి దుక్క రోజారాణి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య లబ్ధిదారులకు కిట్లను పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం, ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతి, ఏసీడీపీవో కె.రూపలత, సూపర్‌వైజర్ బి.సత్యప్రియ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎల్.దుర్గ, పి.కుమారి, కె.దాలమ్మ, పి.అనసూయమ్మ, పి.రూపావతి, జయలక్ష్మి, పి.కుమారి, కె.నాగమణి, పి.రవణమ్మ పాల్గొన్నారు.

మందస: అంగన్‌వాడీ కేంద్రాలతో పౌష్టికాహారం లభిస్తుందని ఎంపీపీ డొక్కరి దానయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి కె.వసుంధరాదేవి అన్నారు. గర్భిణులు, బాలింతలకు ఇంటికే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఇంటికే రేషన్‌తో మరింత ప్రయోజనం లభిస్తుందన్నారు. టేక్ హోం రేషన్ పథకం కింద నెలకు సరిపడా మూడు కిలోల బియ్యం, కిలో దాల్, అరలీటరు ఆయిల్, రెండు ఐదేసి లీటర్ల పాలు, రెండుసార్లు 25 కోడిగ్రుడ్లు అందజేస్తామన్నారు. సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, సూపర్‌వైజర్లు సీహెచ్‌వీ రామలక్ష్మి, బి.మంగమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సీహెచ్ లక్ష్మణమూర్తి, పులారి తవిటయ్య పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టేక్ హోమ్ రేషన్ కార్యాక్రమంలో భాగంగా పోషణ కిట్లను జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ కె.లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎం.అప్పారావు, ఎంపీటీసీ సభ్యురాలు దూబ లక్ష్మి ఉన్నారు.

కంచిలి: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐసీపీఎస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంపూర్ణపోషణ్ కిట్లు, టేక్ హోమ్ రేషన్ పంపిణీ, తల్లిపాల వారోత్సవాలను ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం పోషణ కిట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎస్.హైమావతి, ఐసీడీఎస్ పీవో సీహెచ్ ఇందిర, ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, ఏసీడీపీవో కె.గోవిందరాజులమ్మ, సూపర్‌వైజర్లు జి.డి.రత్నం, సీహెచ్ నాగలక్ష్మి, బి.లక్ష్మి, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీవో శర్వాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు లబ్ధిదారులకు పోషణకిట్లను పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, తహసీల్దారు మధుసూదనరావు, కమిషనర్ నాగేంద్రకుమార్, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, పోతనపల్లి హరిప్రసాద్, అంబటి ఆనందరావు, కొవ్వూరు వినోద్‌కుమార్, తూముల శ్రీనివాసరావు, సూపర్‌వైజర్‌లు దున్న సునీత, ఉర్మాన దానమ్మ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: గర్భిణుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపాలిటి పరిధి బెల్లుపడ అంగన్‌వాడీ కేంద్రంలో టేక్ హోమ్ రేషన్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఐసీడీఎస్ సీడీపీవో నాగరాణి, సూపర్‌వైజర్ అపర్ణ పాల్గొన్నారు..

ఇచ్ఛాపురం రూరల్: మాతా, శిశు సంరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందని ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. టి.బరంపురం, ఈదుపురం, కేశుపురం పంచాయతీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన టేక్ హోం రేషన్ కార్యక్రమంలో పాల్గొని పౌష్టికాహార కిట్లను అందజేశారు. సర్పంచ్‌లు కారంగి త్రినాథ్‌రెడ్డి, నర్తు వరప్రసాద్, గుజ్జు ఢిల్లీరావు, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, సూపర్‌వైజర్లు నీలవేణి, పి.పల్లవి పాల్గొన్నారు.

నందిగాం: శిశువులకు తల్లి పాలు అమృతంతో సమానమని సర్పంచ్ జడ్యాడ రమణమ్మ అన్నారు. మండలకేంద్రంమైన నందిగాం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేశారు. ఏసీడీపీఓ బి.ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ శారదాబాయి, నాయకులు అంబోడి విష్ణు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: శాసనాంలో లబ్ధిదారులకు కిట్లను అందిస్తున్న ఎంపీపీ బోర పుష్ప



నందిగాం: పోషణ కిట్లు అందజేస్తున్న సర్పంచ్ రమణమ్మ



మందస: పౌష్టికాహారం అందజేస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య



సంతబొమ్మాళి: కిట్లను అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు వసంతరెడ్డి



కంచిలి: పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



కాశీబుగ్గ: కిట్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ గిరిబాబు, పీవో శర్వాణి



ఇచ్ఛాపురం: కిట్లను అందజేస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



మాట్లాడుతున్న మోహనరావు

పలాస: మాకన్నపల్లి గ్రామానికి చెందిన జీడి రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు కోరారు. ఇటీవల జీడి రైతు సైని సింహాచలం అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. అతని గ్రామం మాకన్నపల్లిలో బుధవారం జీడి రైతు సంఘం జిల్లా కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్ అధ్యక్షతన సింహాచలం సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా జీడి పిక్కల ధరలు దిగజారడంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఈ ఏడాది జీడి పిక్కలు ధరలు పెంచాలని, 80 కిలోల బస్తా పిక్కలను ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా రూ.16 వేలుకు కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైని దేశయ్య, సీఐటీయూ నాయకులు ఎన్.గణపతి, పీవోడబ్ల్యూ నాయకురాలు కె.హేమావతి ఉన్నారు.

చిన్నకొజ్జిరియాలో నేత్ర వైద్య శిబిరం



రోగులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ సీతారాం

కంచిలి: మండలంలోని చిన్నకొజ్జిరియా గ్రామంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఆరోగ్య వరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు.సర్పంచ్ గొనప సీతారాం శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. 45 మందికి నేత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. 12 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. 11 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. ఆస్పత్రి వైద్య సహాయకుడు వి.కిరణ్ రోగులను పరీక్షించారు.

పింగళికి ఘన నివాళి



జాతీయ పతాకాలతో పింగళి చిత్రపటం వద్ద విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య 147వ జయంతి వేడుకలను మండపల్లి తోటూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి సుహాశ్ చంద్ మాట్లాడుతూ.. 1921 సంవత్సరంలో విజయవాడలో జరిగిన అఖిల భారతీయ కాంగ్రెస్ మహాసభల్లో వెంకటయ్యగారు కీలక భూమి పోషించారన్నారు. అ సందర్భంగా మహాత్మాగాంధీ ప్రతిపాదనతో వెంకయ్య జాతీయ పతాకాన్ని రూపొందించారని వివరించారు.

ఐటీఐలో సీట్ల భర్తీకి రెండో కౌన్సెలింగ్ రేపు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గలో డాక్టర్ కణితీస్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో మిగులుసీట్ల భర్తీకి ఈ నెల నాలుగో తేదీన రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. అసక్తి..అర్హత ఉన్న విద్యార్థులు ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని అధికారులు తెలిపారు. టెన్త్ మార్కుల మెమో, కులధ్రువీకరణ పత్రం, టీసీ, ఆధార్ కార్డు విధిగా తెచ్చుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 94928 43849 నంబర్‌ను సంప్రదించాలి.

కార్యదర్శులు బాధ్యతగా పని చేయాలి



మాట్లాడుతున్న గిరిబాబు

కాశీబుగ్గ: సచివాలయ వ్యవస్థలో కార్యదర్శులే కీలమని.. వారు జవాబుదారీతనంగా పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు అన్నారు. కాశీబుగ్గలోని ఎస్ఎస్ఐ ఇనిస్టిట్యూట్‌లో శ్రీకాకుళం కార్పొరేషన్, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం మున్సిపాల్టీల సచివాలయం కార్యదర్శులకు వృత్యాంతర శిక్షణను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉన్నతమైన ఆశయంతో.. పాలనలో గొప్ప మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకుని ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్లు యాదము అప్పలస్వామి, శ్రీను పాల్గొన్నారు.

డాక్యుమెంటేషన్ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రామారావు

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్యుమెంటేషన్ కార్యాలయాన్ని శాసనమండలి సభ్యుడు నర్తు రామారావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పిలక సంతోష్, డాక్యుమెంటేషన్ రైటర్ పులకల శ్రీరాములు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా..

సోంపేట: మామిడిపల్లి గ్రామానికి చెందిన దున్న తులసమ్మ ఇటీవల పాము కాటుతో మృతి చెందింది. దీంతో ఆమె కుమార్తెలకు బారువ ఎస్సై చిరంజీవి రూ. ఐదువేలు ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు.

కొత్తవంతెన నిర్మాణానికి సహకరించండి



ప్రద్యుమ్నకి వినతి పత్రం అందజేస్తున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

ఇచ్ఛాపురం: బాహుదానదిపై కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ రూపొందించాలని సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు అండ్ ఆర్‌అండ్‌బీ శాఖ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్నని విజయవాడలోని ఆయన కార్యాలయంలో బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. కొత్త వంతెన నిర్మాణానికి సహకరించాలని కోరారు.

రైతుల సమస్యలు పరిష్కరిస్తాం



సచివాలయంలో సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్ సత్యనారాయణ

సోంపేట: పలాసపురం గ్రామంలో జగనన్న భూసర్వే చేపట్టి రైతుల సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరిస్తామని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. పలాసపురం గ్రామంలో జగనన్న భూసర్వేలో సాంకేతిక సమస్యలు వచ్చాయి. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ తడక జోగారావు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బుధవారం పలాసపురం సచివాలయాన్ని తహసీల్దార్ సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సమన్వయంతోనే అభివృద్ధి

- సమన్వయకర్త పిరియా సాయిరాజ్



ఇచ్ఛాపురం: సమావేశంలో మాట్లాడుతున్న సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ భవనాలు సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. జరడా నుంచి అరకబద్ర వరకు కేధారిపురం, ముచ్చింద్రలకు తారు రోడ్లు కావాలని సర్పంచ్‌లు కారంగి త్రినాథ్, నీలాపు సారధిరెడ్డిలు కోరారు. మండపల్లి పంచాయతీలో భీమసముద్రం గెడ్డపై వంతెన, బుడ్డేపుపేట నుంచి పంట పొలాలకు వెళ్లేందుకు మినీ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పార్టీ నాయకుడు పిట్ట మామయ్య కోరారు. మండల అభివృద్ధి కోసం రూ.60 లక్షలు కేటాయించడంతో పాటు ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయా పంచాయతీలకు కేటాయించిన రూ.20 లక్షల నిధులతో పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సాయిరాజ్ సూచించారు. సమావేశంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న పనుల నివేదికివ్వండి

ఇచ్ఛాపురం: అసంపూర్తి పనులు నిలిచిపోయి ఉంటే ఆటువంటి వాటికి సంబంధించిన నివేదికను సిద్ధం చేసి తనకు అందజేయాలని సమన్వయకర్త సాయిరాజ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ముఖ్యనాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గురువారం శ్రీకాకుళంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ అధ్యక్షతన జరగనున్న నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తయ్యేలా కృషిచేస్తానన్నారు. తహసీల్దార్ మీనాదేవి, కమిషనర్ ఎస్.రమేష్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబానికి సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ విజయ



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న చైర్‌పర్సన్ విజయ

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందజేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట సచివాలయం -1 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వారికి చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ప్రజలకు సంక్షేమఫలాలు అందాలంటే మళ్లీ సీఎం జగన్‌కు అండగా నిలవాలని స్థానికులను కోరారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ ఎం.వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పొడుగు కామేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఓటర్ల సర్వే



వజ్రపుకొత్తూరు: పెద్దబొడ్డపాడులో సర్వే చేస్తున్న సిబ్బంది



పలాస: ఓటర్ల ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలో ఓటర్ల సర్వే ముమ్మరంగా సాగుతోంది. ప్రతి ఇంటికి అధికారులు వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను ఓటర్ల జాబితాతో సరి చూస్తున్నారు. బుధవారం పెద్దబొడ్డపాడు, నగరంపల్లి, దేవునల్తాడ, తదితర గ్రామాల్లో సర్వే చేపట్టారు. మండలంలో సర్వే జోరుగా జరుగుతున్నట్టు తహసీల్దార్ బి.అప్పలస్వామి తెలిపారు.

పలాస: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కేదారిపురం సర్పంచి ధనుంజయరావు చెప్పారు. గ్రామంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఫాల్గుణరావు పాల్గొన్నారు.